**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 02 మే, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : అనంతపురం తదితర జిల్లాల గ్రామీణ మంచినీటి (కొరత ఉన్న) సరఫరా పథకం (ఆర్.డబ్ల్యూ.ఎస్) సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు 5,18 మాసాల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ...**

**ఆర్యా!**

అనంతపురం తదితర జిల్లాల గ్రామీణ త్రాగు నీటి సరఫరా పథకం (ఆర్.డబ్ల్యూ.ఎస్) సంస్థలో పని చేస్తున్న 600 మంది కార్మికులకు (5 నెలల నుండి 18 నెలల వరకు) వేతన బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్రంలో త్రాగునీటి కొరత ఉన్న దాదాపు 30–40 శాతం గ్రామాలకు ఆర్.డబ్ల్యూ.ఎస్. సంస్థ ద్వారా త్రాగు నీరు సప్లై అవుతున్నది. ఈ సంస్థలో పథకం మెయింటనెన్సులో పనిచేస్తున్న కార్మికులకు గత 5 నెలల నుంచి 18 నెలల వేతనాలు ఇవ్వలేదు. అనంతపురం జిల్లాలో వాటర్ వర్క్స్ శ్రీరామ్‌రెడ్డి వాటర్ స్కీంలో గత 5 నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదు. మెయింటనెన్సు కాంట్రాక్టర్లుకు ప్రభుత్వం గత 9 నెలలుగా నిధులు 10.5 కోట్ల రూపాయలు విడుదల చేయనందున, వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నదని చెబుతున్నారు. అనంతపురం లాంటి కరువు ప్రాంతాలలో మంచినీటి సరఫరాకు ఈ పథకాలే శరణ్యం. కరోనా (కొవిడ్–19) వ్యాప్తి ఉన్నప్పటికి రేయింభవళ్ళు అనక ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కార్మికులు మంచినీటి సరఫరా సేవలు అందిస్తున్నారు. త్రాగు నీటి సరఫరా పథకాలకు 14వ ఫైనాన్సు కమీషన్ నిధులు కూడా విడుదల అయినట్లు పత్రికలలో వార్తలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి సరఫరా సేవల్లో ఉన్న కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. నిధులు జిల్లా పరిషత్ సంస్థలకు విడుదలచేసి వేతనాలు చెల్లించేలా చూడగలరు. కార్మికులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. గమనించి చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి